క్లుప్తంగా

శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వేముల : మండలంలోని గొందిపల్లెలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు అభిషేకాలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పురోహితుడు అశోక్‌శర్మ స్వామి వారికి పూజలు నిర్వహించి హారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

తిరుమలకు మహా పాదయాత్ర

వేముల : మండలంలోని పెద్దజూటూరు గ్రామానికి చెందిన గ్రామస్తులు శనివారం తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు చప్పిడి విజయ్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరి తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ సారి తిరుమలకు మహా పాదయాత్రగా వెళుతున్నామన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

జమ్మలమడుగు : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఎన్నికల పరిశీలనాధికారి కన్నబాబు 87వ పోలింగ్ కేంద్రమైన దానవులపాడు గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. ఈనెల 28వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి పేర్లను ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఆదేవిధంగా చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించడంతో పాటు మార్పులు చేర్పులు ఉంటే వాటిని సరిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆదిమూలపు సాయిశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శివప్రసాద్, ఎన్నికల డీటీ వివేకానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్పోర్ట్స్‌మీట్‌లో విద్యార్థుల ప్రతిభ

వేంపల్లె : జిల్లాస్థాయి స్పోర్ట్స్‌మీట్ పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం కడపలో శివసాయి గ్రూప్ అండ్ వేదాస్ ఇన్‌స్టిట్యూషన్ వారు నిర్వహించిన వేదాస్ ఉత్సవం 2024–25 జిల్లాస్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు జూనియర్ బాలుర ఖోఖో విభాగంలో మొదటి బహుమతిని గెలుచుకున్నారన్నారు. అదేవిధంగా సీనియర్ వాలీబాల్ విభాగంలో రెండవ బహుమతిని సాధించి తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారన్నారు.

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

పెండ్లిమర్రి : మండలంలోని వెల్లటూరులో రైతు సాధికార సంస్థ, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులచే శనివారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చిన్న పిల్లలు, స్త్రీల మీద జరుగుతున్న దాడులకు, హింసకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి జాతీయస్థాయిలో ప్రచారం చేస్తున్నామన్నారు. విటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై వ్యాచరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీమ్ లీడర్ సందీప్, హెచ్‌ఎం శ్రీనువాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

కమలాపురం : స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. శనివారం డీఆర్‌డీఏ–సీడప్, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు వివిధ ప్రాంతాలకు చెందిన 78 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. వారిలో 43 మందిని కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేసుకున్నారని వెలుగు ఏపీఎం గంగాధర్ తెలిపారు. ఏఐఎల్ డిక్సన్‌లో 27 మంది, నవభారత్ ఫెర్టిలైజర్స్‌లో 13 మంది, ఎల్‌ఐసీలో ముగ్గురికి ప్లేస్‌మెంట్ లభించిందని గంగాధర్ తెలిపారు. ఈనెల 43 మందికి ప్లేస్‌మెంట్ చూపించామని, ఇక నుంచి ప్రతి నెల జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీడప్ పీఓ పృథ్వీరాజ్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలి

జమ్మలమడుగు : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు ఇవ్వవలసిన వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ కోరారు. శనివారం ఎన్జీఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు నెలలుగా ఆసుపత్రులలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందుల పడుతున్నారన్నారు.

సర్వే చేసి హద్దులు చూపించండి

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరు పరిధిలో ఉన్న యానాదికాలనీలో ఉన్న ఇళ్ల స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ శనివారం చిలంకూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ యామునికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాద కాలనీ ఏర్పాటు చేసి సుమారు 40 ఏళ్లు అయిందన్నారు. అయితే కాలనీ చుట్టు పక్కల భూములను అగ్రవర్ణాల వారు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. అధికారులు స్పందించి ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరారు.

వెల్లి విరిసిన సేవా భావం


వైఎస్ జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను పులివెందుల పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో భారీ కేక్‌ను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులతో కలిసి కట్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు చీరలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అర్హులైన వారందరికీ అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. స్నేహిత అమృత హస్తం భవన నిర్మాణానికి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిల్ రమణలు రూ.40వేలను ఎంపీ చేతులమీదుగా సేవా సమితి అధ్యక్షుడు రాజుకు అందించారు. అనాథ ఆశ్రమాలలో వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ప్రభుత్వ బాలికల వసతి గృహంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రుక్మిణీదేవి కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణల ఆధ్వర్యంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరాజు వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. అంధుల ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ నాయకులు కృష్ణమూర్తి, సూరిల ఆధ్వర్యంలో అంధులకు అన్నవితరణ చేశారు. నల్లపురెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బలరామిరెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచ్ మౌనికలు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్లు కిశోర్, కోడి రమణ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, ఈశ్వరరెడ్డి, వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, కార్యదర్శి సునీల్, పౌరసరఫరాల మాజీ డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, ఇరికిరెడ్డి వీరారెడ్డి, కౌన్సిలర్లు కాంతమ్మ, రాజశేఖర్ రెడ్డి, కనక, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు నూరుల్లా, హేమంత్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, రామాంజనేయులు, అంబకపల్లె అంజి, అంబకపల్లె సుబ్బరాయుడు,

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక ఎయిమ్ ఫర్ సేవ ఛాత్రాలయంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు. అనంతరం భారీ కేక్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి విద్యార్థులతో కలసి కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద హార్టికల్చర్ స్టేట్ మాజీ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఆ పార్టీ మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ పెద్ద దర్గాలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, గంగాధర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, మహ్మద్ సాదిక్, ఆర్‌పీఎస్ఆర్, జగన్ మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, సునీల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సత్యంరెడ్డి, మోహన్‌రెడ్డి, గఫార్, దేవదానం, నగేష్, హాల్ సురేష్, ఖాజా హుసేన్, గౌస్ మున్నా, జిలానీ బాషా, షావలి, మోనార్క్, శ్రీరాం రమణ, గండి భాస్కర్, ఆచారి, మద్రి సుబ్బన్న, విజయేంద్రారెడ్డి, మైసూరారెడ్డి, జనార్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సురేష్, హీరామియ్య, చంద్ర శేఖర్, చంద్రపాల్ తదిదతరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రమణారెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, జెసీఎస్ మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వీరారెడ్డి, నాగమల్లారెడ్డి, క్రిష్టారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల నాయకులు స్థానిక బస్టాండు ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ వి.రామమోహన్‌రెడ్డి, వి.రాజగోపాల్‌రెడ్డి, వి.అరవిందనాథరెడ్డి, బీఎస్ బ్రహ్మానందరెడ్డి, శివచంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, వెలుగోటి చంద్రశేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు శివారెడ్డి, పవన్‌చంద్రారెడ్డి, పి.రామ్మోహన్, కృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు జాఫర్, మనోహర్‌రెడ్డి, రాజబాబు, కృష్ణారెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, మధు, ప్రతాప్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రిషికేశవరెడ్డి సీతారామిరెడ్డి మైనారిటీ నాయకులు ఎం.ఎ.బషీర్, ఖాదర్‌వల్లి, నజీర్, షబ్బీర్, హాజీవలి, బిలాల్ తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వేములలో..

వేముల : గ్రామాల్లో మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే వేల్పులలో వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ లింగాల ఉషారాణిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. గ్రంథాలయ డిజిటల్ లైబ్రరీకి రూ.లక్ష విలువ చేసే పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, మాజీ పీసీబీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక గండి రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, పేదలకు బట్టలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సింగారెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో కేకు కట్ చేశారు. వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ నాయకులు, కార్యకర్తలు పాత గండి రోడ్డులోని మదర్ థెరిసా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం అందజేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మాజీ దేవస్థాన చైర్మన్ కురాకుల వెంకటేష్, సర్పంచ్ ఆర్.శ్రీనివాసుల ఆధ్వర్యంలో పాములూరు, తాళ్లపల్లె ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపీటీసీ రాజకుమార్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పలకలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కన్వీనర్ మునీర్, రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులుపాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : ఇనగలూరు బస్టాండ్ వద్ద శనివారం తాలుకా ప్రధాన కార్యదర్శి యాడికి దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల గంగయ్య, బి.వెంకట్రామిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొప్పుల శివశంకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల నాగేశ్వర రెడ్డి, కొప్పుల బంగారు మునెయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తుమ్మలపల్లె సర్పంచ్ వి.రామసుబ్బారెడ్డి, బండి విష్ణువర్ధన్‌రెడ్డి, టి.రామాంజనేయరెడ్డి, మార్తల గురుమోహన్‌రెడ్డి, బసిరెడ్డి కృష్ణారెడ్డి, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ నాయకులు, కార్యాకర్తలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక పార్టీ కార్యాలయంలో భారీగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు మండల, పట్టణ ప్రాంతం నుంచి భారీగా కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో 116 మంది రక్తదానం చేశారు. అనంతరం క్యాంబెల్ ఆసుపత్రిలో ఎం.హృషి కేశవ రెడ్డి ఆధ్యంలో కేక్‌ను రామసుబ్బారెడ్డి కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, మార్పల్ శ్రీను, శివగుర్విరెడ్డి, కొమెర్ల మోహన్‌రెడ్డి, ముల్లాజానీ, హనుమంతరెడ్డి, యోబు, మహేశ్వరరెడ్డి, పోరెడ్డి, జీకెబ్రదర్స్, ఫయాజ్, హృషికేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణల ఆధ్వర్యంలో గండిలోని వీరాంజనేయ స్వామి సన్నిధిలో జగనన్న పేరిట ప్రత్యేకంగా పూజలు చేయించారు. అలాగే వేంపల్లెలోని అనాథాశ్రమంలో పార్టీ నేతలు ఈశ్వరరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాలకృష్ణ, రామాంజులరెడ్డిలు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : ఊటుకూరు రింగ్‌రోడ్డు వైఎస్సార్ సర్కిల్‌లో కమలాపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు నరేన్ రామాంజనేయరెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె మండలం నాయకులు గుత్తిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కళాయాదవ్, సుబ్బరాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, మాజీ మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలిలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. స్థానిక సంగమేశ్వర పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రొద్దుటూరు పట్టణంలోని వృద్ధాశ్రమం, అనాథ శరణాలయానికి రూ.లక్ష విరాళం అందజేసినట్లు మాజీ మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి తెలియజేశారు. అలాగే కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎన్.శ్రీధర్‌రెడ్డి, ఆకుల రవికుమార్, వాసుదేవరెడ్డి, గోపాలకృష్ణ, తిరుమల రెడ్డి, సిద్ధు, సూర్యమునిరెడ్డి, ప్రతాప్, వెంకట్, రామాంజనేయులు, కిట్టు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : కొండాపురం, తాళ్లప్రొద్దుటూరులలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చింత నవజ్యోత్‌రెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగేష్, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, గోపినాథ్, మండల యూత్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కొండు వినోద్ కుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, హరినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గణేష్‌పురం వద్ద వైఎస్ఆర్సీపీ నేతలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, పార్టీ నేతలు సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, శశికుమార్‌రెడ్డి, గోము సుబ్బారెడ్డి, బాలిరెడ్డి, ముకుందారెడ్డి, యల్లారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

వల్లూరు (చెన్నూరు) : మండల కమిటీ ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామానుజులరెడ్డి పార్టీ ఆఫీస్ వద్ద పంచాయతీ ఉపాధ్యక్షుడు జుమన్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. ఎంపీపీ చీరల సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేశారు. అనంతరం యువ నాయకులు పెడబల్లె ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్త రోడ్డు వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఎస్ఆర్ (చిన్నా), ఎంపీటీసీలు దుంప నాగిరెడ్డి, ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, సర్పంచ్ తుంగచంద్రశేఖర్ యాదవ్, ముదిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, మండల నాయకులు సుబ్బారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, నిత్యపూజ, రామనపల్లె భాస్కర్‌రెడ్డి, మంజులరెడ్డి, మైనారిటీ నాయకులు అన్వర్, రబ్, అస్రత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం : మండలంలోని నార్జంపల్లె, రామచంద్రాయపల్లె గ్రామాల్లో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శివ గుర్విరెడ్డి, సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి హనుమంత్‌రెడ్డి, జిల్లా మునిసిపల్ విభాగ అధ్యక్షుడు వి.రుషికేశ్వరరెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.


కమలాపురంలోని ఛాత్రాలయ విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న నరేన్ రామాంజులరెడ్డి


వేములలో కేక్ కట్ చేస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, ఎంపీపీ, తదితరులు


వేల్పులలో చీరెలను పంపిణీ చేస్తున్న గ్రంథాల సంస్థ మాజీ చైర్ పర్సన్ తదితరులు


వేంపల్లె : విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్


ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి


ఎర్రగుంట్ల : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి


జమ్మలమడుగులో కేక్ కట్ చేస్తున్న రామసుబ్బారెడ్డి

27న జరిగే ర్యాలీని విజయవంతం చేయండి


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి

కమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 27న కమలాపురంలో జరిగే నియోజకవర్గ స్థాయి ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు మాసాలు పూర్తి అయిందని, అయినప్పటికి సూపర్ సిక్స్‌లో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. దీపం–2 పథకంలో భాగంగా కేవలం ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారని, అది కూడా అరకొరేనన్నారు. చాలా మందికి ఇప్పటికి డబ్బులు పడలేదన్నారు. అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని, ఇంకా 30 శాతం వరకు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటికే రూ.6 వేల కోట్లు ప్రజల నెత్తిన రుద్దారన్నారు. మరో రూ.9 వేల కోట్లు పెంచడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం కూతల, కోతల ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. మనం అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉండాలన్నదే జగనన్న లక్ష్యం అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం చేపట్టిన బాదుడే బాదుడు నుంచి ప్రజలను రక్షించడానికి జగనన్న పిలుపు మేరకు ఈనెల 27న శాంతి యుత ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కమలాపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని, నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు విరివిగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత

వేంపల్లె : ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా తెలిపారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా స్థానిక ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులు, అధ్యాపకులు ధ్యాన సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన సాధన ప్రతిరోజు చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం, మనశ్శాంతి లభిస్తాయన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగా గురువులు భారతి, శ్రీదేవిలు మాట్లాడుతూ విద్యార్థులందరూ ధ్యానాన్ని ఒక దినచర్యగా మలుచుకోవడంవలన కోపం తగ్గి మానసిక ఒత్తిడి రాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, డీన్ వెల్ఫేర్ వెంకటేష్, క్యాంపస్ వైద్యులు ప్రభాకర్ రెడ్డి, మెడిటేషన్ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి డాక్టర్ ఇసీ దినేష్‌రెడ్డి తెలిపారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్ రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. గుండె జబ్బులకు సంబంధించి టోటల్ ప్యాకేజీ కింద రూ.1800లకు సీబీసీ, టీఎంటీ, 2డీ ఏకో, ఎఫ్‌సీపీ, ఈసీజీ టెస్టులను నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణురాలు డాక్టర్ డి.నిహారిక క్యాన్సర్‌పై అవగాహన, స్క్రీనింగ్, క్యాన్సర్ రోగులకు వైద్య చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రముఖ షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. షుగర్ పరీక్ష చేయించుకోవాలనుకునేవారు పడగడుపున ఏమి తినకుండా రావాలన్నారు. కావున షుగర్ సమస్యలు, గుండె జబ్బులు, క్యాన్సర్ సమస్యలతో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నేటి నుంచి నీటి సరఫరా పునరుద్ధరణ

పులివెందుల టౌన్ : పట్టణానికి నీటిని సరఫరా చేసే నక్కలపల్లె సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జరుగుతున్న పైపులైన్ లీకేజీ పనులు పూర్తయ్యాయని, ఆదివారం నుంచి నీటిని సరఫరా పునరుద్ధరిస్తామని శనివారం మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ చిదానందరెడ్డి, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

పాఠాలు బోధించకపోతే చర్యలు తీసుకుంటాం


ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈఓ మీనాక్షి

వేంపల్లె : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి హెచ్చరించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే రికార్డులను పరిశీలించి విద్యా బోధనపై ఆరా తీశారు. ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు టైం టేబుల్ వారీగా సబ్జెక్టులను బోధించాలని ఆదేశించారు. టైం టేబుల్ వారీగా విద్యార్థులకు విద్యనందించకపోతే చర్యలు తీసుకుంటానన్నారు. బాలికల పాఠశాలలో పనిచేసే సైన్సు ఉపాధ్యాయులు బోధించకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పాఠశాల హెచ్‌ఎంపై ఇచ్చిన ఫిర్యాదును కూడా విచారించి ఆర్‌జేడీకి నివేదిక పంపిస్తానని తెలిపారు. అనంతరం హెచ్‌ఎం నారాయణమ్మకు కూడా డీఈఓ తగు సూచనలు ఇచ్చారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. ఇంటర్ బోధించే పీజీటీలు రెండు పీరియడ్లు మాత్రమే చెబుతున్నారని టైం టేబుల్‌లో ఎక్కువ పీరియడ్లు చెబుతున్నట్లు చూపిస్తున్నారని, మహిళా ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గత వారం రోజుల క్రితం మహిళా టీచర్లు అని కూడా చూడకుండా గురునాథ్ రెడ్డి అనే టీచర్ అసభ్య పదజాలాలతో మాట్లాడాడని.. దీంతో మహిళలకు భరోసా కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డీఈవోను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ధ్వజశిఖర కలశ ప్రతిష్ట ఉత్సవాలు


తాతిరెడ్డిపల్లె గ్రామంలోని శ్రీకోదండరామస్వామి ఆలయం

లింగాల : తాతిరెడ్డిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండరామస్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ నుంచి శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమద్ దేవతా శిఖర కలశ ధ్వజ ప్రతిష్ఠా, శ్రీసీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 25వ తేదీన యంత్ర ప్రతిష్ఠ, హోమాలు, ధ్వజశిఖర కలశ ప్రతిష్ఠ, తదితర కార్యక్రమాలు, శ్రీసీతారామ కల్యాణం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సాయంత్రం గ్రామోత్సవం, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే దేశవు వృషభ రాజములు, సీనియర్ వృషభములచే బండలాగుడు పోటీలు నిర్వహించనున్నామని.. ఈపోటీలలో గెలుపొందిన ఎద్దులకు రూ.70వేలు, రూ.50వేలు, రూ.30వేలు, 20 వేలు, రూ.10 వేల నగదుతోపాటు పోటీలో పాల్గొన్న ప్రతి వృషభరాజములకు కన్సలేషన్ బహుమతి ఉంటుందన్నారు.